BOOK POST- PRINTED MATTER Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 20 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 జూన్ 16-30 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ లయకర్త నీ మీదికి వచ్చుచున్నాడు

మమ్మును మాదేశాన్ని తన ఉగ్రతపాలు కాకుండా చూస్తున్న 'లయకర్త'యైన మా 'దేవునికి స్తోత్రము' ప్రియమైన దేవుని వారలారా!

మానవ చరిత్రలో అనేక దేశాల్ని, జాతుల్ని లేక కొన్ని మతాల్ని లయం చేద్దామన్న ఉద్దేశంతో దండయాత్ర చేసిన రాజులు కలరని మనం పాఠాలుగా చదువుకున్నాం. ఎందరో రాజులు పూర్వదినాల్లో ప్రపంచాధిపత్యం సాధించాలని ఉవ్విళ్ళూరారని మనకు తెలుసు. మనదేశంపైనా క్రీస్తు పూర్వం నుండి క్రీస్తు శకం 1970 వరకేమిటి 90 దశకాల్లో కూడా విదేశీ దండయాత్రలు జరిగాయి. అయినా మనదేశం ఎవరివసం కాలేదు. మన సంతతి లయం కాలేదు. మనవలే ప్రపంచంలో అనేక ఇతర దేశాలు కూడా ఇటువంటి దండయాత్రలను ఎదుర్కొన్నవే. అయినా ఆయాదేశాలు వాటికి సంబంధించిన మానవ జాతులు లయం కాలేదని మనం ఎరుగుదుము. చరిత్రలో మనదేశానికున్న ప్రాముఖ్యతేంటంటే... క్రీస్తుపూర్వం నుండి క్రీస్తుశకం ఇప్పటివరకు దేశ విస్తీర్ణం పెంచుకొనేందుకు ఇతర దేశాలతో మనదేశం యుద్ధం చేయలేదు. అలా చేసి దురాక్రమణ చేసినట్లు చరిత్రలోనూ కానరాదు. ఇది మనదేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనను పరుల యెడలను, వారిస్వాస్థ్యముల యెడలను మనకు గల గౌరవాన్ని ఆ విషయం లోకానికి చాటిచెబుతుంది. అట్టి దేశంలో మనల్ని జన్మింపజేసిన దేవునికి స్తోత్రము. సృష్టి లయమవాలన్నా, మానవజాతి లయమవాలన్నా అది ఒక్క పరమాత్మునివల్లే అవుతుందని బైబిలు చెబుతుంది.


★ **ఏమియు విడవకుండ భూమిమీదనున్న సమస్తమును నేను ఊడ్చివేసెదను. ఇదే యెహోవా వాక్కు; మనుష్యులనేమి పశువులనేమి నేను ఊడ్చివేసెదను; ఆకాశపక్షులనేమి సముద్ర మత్స్యములనేమి దుర్జనులనేమి వారు చేసిన అపవాదములనేమి నేను ఊడ్చివేసెదను; భూమిమీద ఎవరును లేకుండ మనుష్యజాతిని నిర్మూలము చేసెదను; ఇదే యెహోవా వాక్కు.**

(వచ్చే సంచికలో....)

పరిచర్యలో దేవుని కుటుంబాలు 2లో..
ఏకమై ఉన్నారా? (ఎడిటోరియల్) 3లో..
దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం
దేవుని వాక్యపు శక్తి 4లో..
మా సంఘానికి రండి! (చాకిరేవు) 5లో..
క్రీస్తు ఆశీర్వాద సభ
యేసుక్రీస్తు సాధారణ ప్రవక్తా? 6లో..
తెలుసుకుందాం 7లో..
'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

*లోకోక్తి :* క్షమాపణ అడగటం చాలా గొప్ప విషయం. ఈ గుణంతో ఎలాంటి పొరపాట్లనైనా సవరించు కోవచ్చు.

- లిన్ జాన్స్టన్.





## వైయస్ జగన్ ఓదార్పుయాత్ర.... జూలై 8 నుండి శ్రీకాకుళంలో !



దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పుట్టిన రోజైన జూలై 8 నుండి శ్రీకాకుళంలో ఓదార్పుయాత్ర తిరిగి మొదలవబోతుంది. అంతకు ముందే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఈ సారి యాత్రలో ఏఏ మంత్రులు, ఎంఎల్ఏలు పాల్గొంటారో చెప్పలేం. ఈ విషయమై పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ రేగుతుందని తెలుస్తోంది. ఫలానా వారు పాల్గొంటారని ఇప్పటి వరకు ఎవరూ చెప్పలేదు. ముఖ్యమంత్రి పార్టీపై పట్టు బిగిస్తూ మంత్రులపై తరచు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు

(2లో...)




★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

# పరిచర్యలో దేవుని కుటుంబాలు

**ప్రభువునందు ప్రియులకు! క్రీస్తు సేవాపరిచర్యలో 'అనేక కుటుంబాలు' తరాలుగా ఆశీర్వాదానికి నోచుకుని సేవ చేస్తున్నాయి. ఆయా కుటుంబాలను గురించి క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేసి పురిగొల్పాలన్న సత్సంకల్పానికి అక్షర రూపమే ఈ శీర్షిక.**

దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనల్ని రక్షించారు. దేవుని కుమారునిగా మనచే పూజింపబడుతూ ప్రకటింపబడుతున్న యేసుక్రీస్తు మనల్ని సర్వలోకానికి 'సువార్త' ప్రకటించమన్నారు. ఆ ఆజ్ఞను బట్టి మనలో అనేకులు ప్రకటిస్తూ.... అందులో భాగంగా తమ తరము వారికి అనేక విధాలా సహాయ సహకారాలందిస్తున్నారు. అందుకు కావాల్సినవన్నీ సమకూర్చుట దేవుని వంతు. బైబిలు చెప్పిన నిజమిది. అందువల్లే లోకంలో ఏమీ లేనివారమైనా యేసుక్రీస్తు మమ్మల్నింత వారినిగా చేసారన్న సాక్ష్యాలకు కొదువ లేనిదే క్రైస్తవం. దేవుడు తన పరిచర్యను కుటుంబంలో ఒక్కరు చేసినా లేక సహకరించినా 'ఆ కుటుంబాన్నంతా' ఆశీర్వదిస్తారు. అదే కుటుంబమంతా చేస్తే ఆ ఆశీర్వాదానికి కొలమానమే ఉండదు. ఇది ఇప్పటికే అనేక క్రైస్తవ కుటుంబాల ద్వారా నిరూపించబడింది. ఎందరో అందుకు సాక్ష్యులుగా లోకంలో ఘనంగా కన్పడుతున్నారు. అయితే అలా దీవించబడిన వారెవరైనా తమను దీవించి ఆశీర్వదించిన దేవుడే పడద్రోయ సమర్థుడని గుర్తుంచుకోవాలి. అలా గుర్తించలేక తర్వాత కాలంలో సేవలో దిగజారిన కుటుంబాలూ, చెల్లాచెదురైన కుటుంబాలూ అక్కడక్కడ చూడగలం. లేక వారిని గురించి వినగలం. దేవునికెట్టి పక్షపాతము లేదు. నిష్పక్షపాత తీర్పు దేవునికే చెల్లు. అందువల్ల సేవాపరిచర్యలు చేస్తున్నవారు, చేస్తామంటూ బయల్దేరు వారూ జాగ్రత్తగా ఉండాలి. దేవుని యెడల మరింత భయభక్తులు కలిగుండాలి. సేవ విస్తరిస్తున్న కొలదీ జాగరూకులై ఉండాలి. జీవితాంతం వరకు ఇతరులపై అన్నింటి కొరకు ఆధారపడుట మానాలి. ఏ విదేశీయులో ఇస్తారు, ఇక్కడ సేవ వెలగబెట్టేస్తాం అన్న భ్రమను వీడాలి. మీ కష్టార్జితాన్ని ఇష్టంగా దేవుని కర్పించాలి. దాన్ని దేవుడు తప్పక దీవించి ఇస్తాడు. లేదా ఇతరులిస్తారన్న భ్రమలోనే కడవరకూ ఉంటే భ్రమలు వీడే రోజు రాకమానదు. క్రైస్తవనాడు మొదట్నుంచీ ఇదే చెబుతుంది. నేడెందరో ఇట్టి వారు తమ మినిస్ట్రీలను నిలబెట్టుకొనేందుకు నెలల కొలదీ ఈ దేశాన్ని వీడి విదేశాల్లో తిరుగుతున్నారు. అట్టి వారిలో చాలా మందికి విదేశీ రాబడి కరవై చతికిలబడిపోతున్నట్లు తెలుస్తోంది. సేవకు రాగానే మొదటి సంవత్సరం నమ్మకం కల్గించుటకు పోషించుట దేవునికి తగును. తర్వాత సంవత్సరం కూడా అలాగే జరుగును. మూడో సంవత్సరం కష్టించి తినాలని దేవుని వాక్యం తెలుపుతుంది. కాబట్టి లేఖనాన్ని ఎరుగుతూ దేవునిలో భయభక్తులు కలిగి సేవలో తరించండి.

**★ భూమికంటే ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో ఆయన యందు భయభక్తులు గలవారి యెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది.**

(వచ్చే సంచికలో....)



*మొదటి తరం* : డా॥ డి.జి.యస్. దినకరన్ & డా॥ స్టెల్లా దినకరన్
*రెండవ తరం*: డా॥ పాల్ దినకరన్ & ఇవాంజెలిన్ పాల్ దినకరన్
*మూడవ తరం*: శ్యామ్, షారోన్ మరియు స్వీటి

# ఎన్నికల షెడ్యూల్ ఖరారు

తెలంగాణలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేల రాజీనామాలతో ఆయా నియోజక వర్గాల్లో ఎలక్షను షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. కాంగ్రెస్ నాయకులేమో తెలంగాణను తెచ్చేదీమేమే, ఇచ్చేదీ మేమే అన్న నినాదంతో ఎన్నికల్లో ప్రజలయొద్దకెళ్తామంటున్నారు. టి.ఆర్.ఎస్ వారేమో కాంగ్రెస్, తెలుగుదేశం వారు తెలంగాణ విషయంలో ద్రోహులేనంటున్నారు. తెదేపా వారెమో టిఆర్ఎస్, కాంగ్రెస్ వారు మ్యాచ్ ఫిక్సింగ్ చెసుకున్నారని చెప్తున్నారు.

ఏదేమైనా ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ ప్రకారం ఆగష్టు తొలి నాటికి తెలంగాణ ప్రజలు ఎవరిని అందలమెక్కిస్తారో తెల్సిపోతుంది. గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ సిరిసిల్ల నియోజకవర్గాల్లో మాత్రం ఎన్నికల కమీషన్ ఎలక్షన్లు వాయిదా వేసింది. కోర్టులో వ్యాజ్యాలుండటమే దానిక్కారణమని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారి ఐ.వి. సుబ్బారావు తెలిపారు.

## వైయస్ జగన్ ఓదార్పుయాత్ర....జూలై 8 నుండి శ్రీకాకుళంలో!

*(మొదటి పేజి తరువాయి.....)*

పార్టీలో చర్చలు బలంగానే జరుగుతున్నాయి. అందుకనుగుణంగానే మంత్రులతో సమావేశాలు తరచుగా ఏర్పాటు చేస్తున్నారు ముఖ్యమంత్రి రోశయ్య. ఇటువంటి పరిస్థితిలో వైయస్. జగన్ చేపడుతున్న ఓదార్పు యాత్ర పార్టీలో ఇంకే పరిణామాలకు దారి తీయనుందోనన్న గుబులు అందరిలోను కనబడుతుందని పార్టీలో కొందరి భావన.

# కాఫీ మరకలు పోవాలంటే...




❑ మన దుస్తుల మీద కాఫీ మరకలు పడితే..... వెంటనే నీటిధార కిందిపెట్టి కాఫీ వదిలేవరకు శుభ్రం చేసి ఆరవేయాలి. ఆ తర్వాత మామూలుగా ఉతక వచ్చు.

❑ ఒక్కోసారి బయట తీసుకొనే కాఫీ దుస్తులమీద పడినట్లయితే..... ముందుగా తడి క్లాత్‌తో కాని, పేపర్ టవల్‌ను తడిచేసి కాని తుడవాలి. ఒకసారి తుడిచి వదిలేయకుండా ఆ క్లాత్ పిండేసి మళ్లీ నీటితో తడుపుతూ కాఫీ తాలూకు అవశేషాలు పూర్తిగా పోయే వరకు తుడవాలి.

**టిప్స్ :**

❖ దొండ, చామదుంప, ఆలూ వంటి కూరలు రుచిగా ఉండా లంటే వేయించిన జీలకర్ర పొడిని చేర్చితే చాలు.

❖ గ్యాస్‌స్టవ్ కొత్తదానిలా మెరవాలంటే... నిమ్మకాయ డిప్పలను ఉడికించి... ఆ నీటిలో స్పాంజిని ముంచి తుడవాలి.

❖ వేసవిలో కూరగాయలు త్వరగా వడలిపోకుండా ఉండా లంటే తడి వస్త్రంలో చుట్టి.. అప్పుడప్పుడు నీళ్ల చల్లుతుంటే వారంరోజుల పాటు తాజాగా ఉంటాయి.

## కావలెను

ప్రతి జిల్లాలో క్రైస్తవనాడు ఉపకార్యాలయాలను ప్రారంభించాలనుకుంటున్నాం. కార్యాలయ నిర్వాహణ, జిల్లాలో గల ముఖ్య సంగతులు మరియు సంఘాలలో జరిగే కార్యక్రమాల వివరాలు సేకరించుటయందు ఆసక్తి గల వారు సంప్రదించండి.

ఫోన్స్ : 9490266640, 9346960601

క్రైస్తవనాడు మరింత విస్తరింపజేయుటకు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి.

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును–బైబిల్
SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES
SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15



**క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు**
వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును–బైబిల్
Sahithi Jewellers
BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 20 16-30 జూన్ , 2010

★ ★ ★

# ఏకమై ఉన్నారా?

**లో**కంలోనే కాదు గాని క్రైస్తవుల్లో సహితం ఎందరు తమ భార్యలతో కలిసి తమ సేవ చేస్తున్నారు? లేక వ్యాపార బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు? మరెందరు తాము వెళ్లిన చోట్లకల్లా తమ భార్యలను తీసుకెళ్తున్నారు? తమ భార్యలను తమ సాటి వారికెందరికి పరిచయం చేస్తున్నారు? తమ కుటుంబీకుల్లోనైనా, స్నేహితుల్లోనైనా, లేక క్రైస్తవ సంఘాల్లోనున్న పెద్దలకైనా, విశ్వాసులకైనా ఎందరికి తాము తెలిసినట్లు తమ భార్య తెలుసు? తమ భార్యల ముఖ పరిచయం, సేవా తత్పరత తమకు పరిచయమున్నవారిలో ఎందరికి తెలుసు? మరెందరు ఆమె సేవను గుర్తించబగలుగుతున్నారు? అలా లేనటువంటి వారి జీవితాలు లోకంలో వర్థిల్లవు అన్న నిజాన్ని గుర్తించమంటున్న పెద్దల మాట నమ్మాలి. అది కేవలం పెద్దలమాటే కాదని గ్రహించాలి. అది సత్యదేవుని నిత్య సంకల్పం. ఆ సంకల్పమే అనాదిగా నెరవేరుతుంది. అందుకు విరుద్ధంగా కొందరు కన్పించినట్లు అనిపిస్తారే గాని వారి అభివృద్ధి నిజంకాదు, ఏదో ఓ రోజున వారు చతికిలపడక తప్పదు. లేదా ఆ లోపునే తమ భార్యల విలువను గుర్తించి లోకానికి పరిచయం చేస్తారు. తద్వారా దేవునికి అనుకూలమైన వారిగా మార్తారు. నేడు లోకంలో ప్రసిద్ధి పొంది ఆశీర్వాదకరంగా కన్పించిన, లేక కన్పిస్తున్న వారిని గురించి ఆలోచించండి. వారందరూ తమ భార్యలను తమతోబాటు లోకానికి పరిచయం చేసుకున్న వారిగానే కన్పడతారు. దేవుడు తొలి భార్యాభర్తలను దీవిస్తూ వారు ఏక శరీరమై ఉందురు అన్నారు. దాన్ని ఆచరణలో పెట్టువారు ఆ మాట చొప్పున దైవాశీర్వాదాన్ని నోచుకొంటారన్నది గుర్తించుట అవశ్యం. 'నరలోకం' ప్రతి పురుషుని విజయం 'వెనుక' స్త్రీ కారణం అంటుంది. 'పరలోకం' పురుషుడు స్త్రీ ఒకే శరీరం అంటుంది. పరలోక జ్ఞానం స్త్రీ వెనుక ఉండదంటూ నీతోనే నీలోనే ఉంటూ ఒకే శరీరంగా లోకానికి కన్పించాలంటుంది. భర్తకు 'సాటియైన' సహాయం భార్య అన్న దేవుని మాటే మనకు శిరోధార్యం. అలా కలసి సేవలు చేస్తున్న వారందరూ నేడు లోకంలో ఘనంగా కన్పడుతున్నారు. కావాలంటే పరిశీలించి చూడండి. భార్య భర్తలు కలసి మెలసి ఐక్యంగా చేస్తున్న ప్రతీ పనీ సఫలమౌతుంది. తద్వారా వారి పిల్లలూ ఆలాగుననే ఫలిస్తారు. ఇది బైబిలు బోధ. అందరూ ఆచరించుట అవశ్యం.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU** ON LINE A/C — Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి : 9490266640, 9346960601.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 69

బైబిల్ — దేవుని మాట × సైన్స్ — శాస్త్రజ్ఞుల మాట



– వై.ఎల్. రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

**దే**వుడు తన సంకల్పం ప్రకారం నరులను భూమి మీద చేసి వారికి ఏవి కావాలో వాటిని ముందుగానే సిద్దపరిచారని మనం నమ్ముతున్నాం. అలాగే అబ్రహాము విషయంలో కూడా నీవు అనేక జనములకు తండ్రివి అగుదువని దేవుడు పలికారు. వారు బ్రతికున్న కాలంలో వారు ఆ మాటయొక్క నెరవేర్పును సంపూర్ణంగా చూడలేక పోయారన్నది సత్యదూరం కాదు. దేవుడు మాట తప్పని వాడు కాబట్టి తప్పక తన మాటను అబ్రహాము యెడల నేరవేర్చారు. నీకు బిడ్డ పుడతారని చెప్పిన దేవదూతలను శారాయి చూచి నవ్విందని బైబిలునందు చూడగలం. గాని పిల్లలు పుట్టేందుకు యౌవ్వనం వృద్ధాప్యం అనేవి దేవునికి అసలు అడ్డురావని వారు గుర్తెరగలేదు. దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుటకు ఏదైనా చేయ సమర్థులని గ్రహించుటే గొప్ప సంగతి.

అబ్రహాము దంపతులు తమకు పుట్టిన బిడ్డను దేవునిలో పెంచారు. అప్పటికే అబ్రహాముకు వృద్ధాప్యంలో ఉన్నాడు. దేవుడు నా గర్భంనుండి అనేక మంది జనంగాన్ని తయారు చేస్తారని చెప్పిన దేవుని మాట అబ్రహాముకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందనుట నిర్వివాదాంశం. అది ఆయన ఊహించిన సంభవం కాదు. దేవుడు పుట్టిన ఒక్క బిడ్డను ఇచ్చేయమన్నప్పుడు అదేంటి దేవుడు ఇచ్చేయమంటున్నారు మరి అనేక జనంగాన్ని రప్పిస్తానన్నారు కదా మరి దేవునికి ఈ కోరికేంటి అన్న సంశయం అబ్రహాములో మనము ఏకోశాన చూడలేము. కాబట్టే ఈ లోకంలో మనందరికి (విశ్వాసులకు) తండ్రిగా ఓ గొప్ప స్థానాన్ని దేవుని వలన అబ్రహాము పొందగలిగాడు.

దేవుడు బిడ్డను బలి ఇమన్నప్పటికి శారాయి ద్వారా ఒక బిడ్డకు తండ్రిగా ఉన్న అబ్రహాము దేవుని మాటకు లోబడ్డాడు కాబట్టే దేవుడు ఆయనను అనేక జనములకు తండ్రిగా చేసారు. అందునుబట్టి ఆయన అనేక జనములకు తండ్రిగా మన బోటి వారిచే పిలువబడుతున్నాడు.

★ **తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతులను సజీవులుగాను చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుని యెదుట, అతడు మనకందరికి తండ్రియైయున్నాడు.**

పై దేవుని వాక్యం అబ్రహాముకు అనేక తరాల తర్వాత యేసు క్రీస్తు తదనంతరం వ్రాయబడినదిగా బైబిల్లో చదువుతున్నాం. అంటే అప్పటి వాగ్దానాన్ని దేవుడు మరోసారి యేసుక్రీస్తు శిష్యుడైన పౌలుచే అప్పటి తరము వారికి గుర్తుచేసారు. దేవుని వలన అబ్రహాముకు కలిగిన ఆ ఘనత లోకంలో నాటి నుండి నేటి వరకే కాదు గాని ఈ యుగాంతం వరకు ఉంటుంది. ఈ ఆశీర్వాదం లోకాంతం వరకు అబ్రహాముకు ఉంటుందనుట మన హృదయాలను ఎంతో ఆనందింపజేయాలి.

★ **దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు.**

దేవుడు అబ్రహాము కుమారుడితో ఒక వంశాన్నే ఏర్పరిచారు. చివరకు దేవుడు తనను పరిచయం చేసుకోడానికి కూడా వారి పేర్లను వాడుకున్నారు. అదేమనగా.....నేను అబ్రహాము ఇస్సాకు యాకోబు దేవుడను అని లేఖనాల్లో వ్రాయించిన దేవుని మనస్సును చూడగలం. దేవునికి వారి పేర్లను వాడుకొనే అవసరతే లేదు. కాని వారి పేర్లను వాడుకున్నారంటే వారి జీవితంలో దేవునికి వారు ఇచ్చిన గౌరవం, విలువ అంతటిది. ఇది మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన జీవితాల్లో దేవుని మాటకు లోబడి ఆచరించాలి.

★ **కుమారుల కుమారులు వృద్ధులకు కిరీటము. తండ్రులే కుమారులకు అలంకారము.**

చూసారు కదా దేవుని లేఖనం. ఆయన మనకు తండ్రి. ఆయనే మనకు అలంకారముగా ఉండాలే గాని ఈలోకంలో ధనం, హెూదా, పేరు, పలుకుబడి కాదు. ఆయన అలంకారముగా ఉంటే లోకంలో ఎవరికీ లేని ఘనతను మనకు ఇస్తారన్నది గుర్తించండి. దేవునిలో ఎదిగేందుకు లేఖనాలను ధ్యానించండి.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

# క్రైస్తవనాడు విజయానికి కారణాలనేకం!

నా సువార్తా జీవిత పయణంలో నా భార్యను ఎరుగని వారుండరు. ప్రత్యక్షంగా నన్నెరిగిన వారిలో సుమారు 95 శాతం వారికి నా భార్య సుపరిచితురాలేనన్నది సత్యదూరం కాదు. ఒక్కోసారి ఆమెను బట్టియే అనేకులు నేను కూడా అక్కడే ఎక్కడో ఉంటానన్న నమ్మకంతో సభలు, కూటములు, సేవా కార్యక్రమాలు జరిగేచోట్ల వెతుకుతుంటారు. ఆ విధంగా నన్ను కలుస్తూ.... మీ భార్యను చూసాం, మీరూ ఇక్కడే ఎక్కడో ఉంటారని మిమ్మల్ని వెతికాం, మీరు కనబడ్డారని నాతో చెప్తుంటారు. అందును బట్టి నేను దేవునికి స్తుతులు చెల్లిస్తుంటాను. సువార్తా పరిచర్య కరపత్రాల ద్వారా ప్రారంభిపక మునుపు లోకంలో పెయింటింగ్ పనులు ఇద్దరం కలిసే చేసేవారం. స్త్రీ కూడా ఆర్టిస్ట్‌గా వ్రాయుట చూచిన అనేకులకు మేము ఆశ్చర్యకరంగా కన్పించేవారము. తద్వారా వారి మస్తిష్కంలో మేం గుర్తుండిపోయేవారం. ఆ విధంగా ఎందరో అందుకు సంబంధించిన వ్యాపారాన్ని మాపై ప్రేమతో మాకప్పగించేవారు. విశాఖలో సుమారు 30 మందికి పైగానే ఆర్టిస్ట్‌లుగా శిష్యులను మలచాను. వారిలో అనేకులు ఇతర ప్రాంతాలు రాష్ట్రాల్లో కూడా ఉన్నారని ఇప్పుడు వింటుంటాను. విశాఖలోనే ఎందరో గౌరవంగా ఆ వృత్తిలో కొనసాగుతూ జీవిస్తున్నారు. వారందరికి నా భార్యంటే వల్లమాలిన అభిమానం. ఆమె చేతి వంటతిని, ఆమెను ప్రేమను పొందని శిష్యులే నాకు ఆనాడు లేరు. వారిలో మమ్మల్ని బట్టి నేడు క్రైస్తవులైన వారూ ఉన్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

(తదుపరి సంచికలో...)

# దేవుని వాక్యపు శక్తి



బ్రదర్ జె. ఫిలిప్

క్రైస్తవనాడు పాఠకులకు మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు నామములో వందనములు. ఈ పత్రిక క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు ఎంతో దీవెనకరముగా ఉండుటను బట్టి మరియు పత్రికాపరిచర్యలో వాడబడుచున్న ఎడిటర్‌గారి కుటుంబమును బట్టి దేవునికి స్తోత్రము. 'క్రైస్తవనాడు' అనేకులకు ఆత్మీయ ప్రోత్సాహమును, హెచ్చరికను, ఆదరణను వీటితో పాటు ప్రపంచమందలి దేవుని ఘనతను హెచ్చించు విధముగా క్రొత్త విషయాలను ఎప్పటికప్పుడు తెలియపరచుచున్నది.

క్రైస్తవనాడు' ద్వారా దేవుని వాక్యమును పంచుకోవడానికి అవకాశం కల్గినందుకు దేవునికి మహిమను చెల్లించుచున్నాను.

మనము దేవుని వాక్యపు శక్తిని గూర్చి ధ్యానము చేస్తూ ముందుకు సాగుదాం.

**'వర్షమును హిమమును ఆకాశము నుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తమును భుజించు వానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును. నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును, నేను పంపిన కార్యమును సఫలము చేయును'** (యెషయా 55:10-11)

దేవుని నోటి మాటలకు మానవ జీవితాలను మార్చే శక్తి కలదు. భూమి మీద పడిన వర్షము మరియు మంచు భూమిని తడిపి భూమిలో నాటబడిన విత్తనము చిగిర్చి ఎట్లు వర్థిల్లునట్లు చేయునో అట్లే దేవుని నోట నుండి వచ్చు వచనము (దేవుని వాక్యము) మానవుని జీవితంలో ప్రవేశించి 'మార్పు' అను తన క్రియను జరిగిస్తుంది. దేవుని నోట నుండి వచ్చు మాట ఆయన ఉద్దేశించిన ఫలితమును రాబట్టును. ఆయన చిత్తమును నెరవేర్చును. అందుకు తగిన వనరులు కలుగజేయుట ద్వారా మరియు కావలసిన ఉపకరణములు అందుబాటులో ఉంచుట ద్వారా ఆయన మాటలు చెవిన బెట్టు వారి జీవితాలలో మార్పును, ప్రాణములకు నెమ్మదిని, ఆత్మకు తృప్తిని కలిగిస్తుంది.

ఆకాశమునుండి వచ్చు వర్షము, మంచు తమ స్వభావమునకు విరుద్ధంగా అనగా భూమిని తడుపకుండా మరలా ఆకాశమునకు వెళ్లవు. ఆలాగుననే మానవ జీవితమును మార్చగల్గి, 'దేవుడు ఇష్టపడు ఉద్దేశ్యమును నెరవేర్చగల సహజమైన శక్తి దేవుని వాక్యమునకు కలదు.'

<u>*అవిశ్వాసిని మార్చును :*</u> **'మీరు క్షయ బీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి పుట్టినవారు'...** (1పేతురు 1:22-25)

మానవుడు దేవుని సత్యమునకు అనగా దేవుని వాక్యమునకు విధేయుడగుట చేత మనస్సునందు పవిత్రపరచబడి, జీవము కల్గినదియు మరియు ఎల్లప్పుడు నిలిచియుండెడిదియునైన దేవుని వాక్యమూలముగా విశ్వాసిగా మార్చబడును.

ఆరీతిన 'నూతన జీవితాన్ని పుట్టించే విత్తనమే దేవుని వాక్యము'.

**క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తి గల పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటి యందు నిలుకడగా ఉండుము.** ( 2 తిమోతి 3:14-15)

'పరిశుద్ధ వాక్యము మానవుడు రక్షణ పొందుటకు తగిన జ్ఞానమును తెలియజేయును.'

**(వచ్చే సంచికలో....)**

**ఎవరైనా మీ బైబిలులో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలి. అంతేగాని మీ గ్రంథాల్లోనూ తప్పులు న్నాయనుట భ్రష్టత్వానికి పరాకాష్ట!** *(వివరాలు వచ్చే సంచికల్లో)*

## NOT OF WORKS, BUT OF GRACE /Ephesians 2:9

| | |
|---|---|
| Acts 15:11 | We believe that we are all saved the same way, by the special favor of the Lord Jesus. |
| Acts 18:27 | Appollos had been thinking about going to Achaia, and the brothers and sisters in Ephesus encouraged him in this. They wrote to the believers in Achaia, asking them to welcome him. When he arrived there, he proved to be of great benefit to those who, by God's grace, had believed. |
| Romans 3:24 | Yet now God is his gracious kindness declares us not guilty. He has done this through Christ Jesus, who has freed us by taking away our sins. |
| Romans 4:16 | So that's why faith is the key! God's promise is given to us as a free gift. And we are certain to receive it, whether or not we follow Jewish customs, if we have faith like Abraham's. For Abraham is the father of all who believe. |
| Romans 11:6 | And if they are saved by God's kindness, then it is not by their good works. For in that case, God's wonderful kindness would not be what it really is-free and undeserved. |
| Galatians 3:18 | For if the inheritance could be received only by keeping the law, then it would not be the result of accepting God's promise. But God gave it to Abraham as a promise. |
| Ephesians 2:5 | That evden while we were dead becuase of our sins, he have us life when he raised Christ from the dead. (It is only by God's special favor that you have been saved!) |
| Ephesians 2:8 | God saved you by his special favor when you believed. And you can't take credit for this; it is a gift from God. |
| 2 Timothy 1:9 | It is God who saved us and chose us to live a holy life. He did this not because we deserved it, but because that was his plan long before the world began - to show his love and kindness to us through Christ Jesus. |
| Titus 3:4-7 | But then God our Savior showed us his kindness and love. |

He saved us, not because of the good things we did, but because of his mercy. He washed away our sins and gave us a new life through the Holy Spirit.

He generously poured out the Spirit upon us because of what Jesus Christ our Savior did.

He declared us not guilty because of his great kindness. And now we know that we will inherit eternal life.

జీవజలములు మినిస్ట్రీ అధినేత రెవ. ఎ. షాలేమ్ ఇశ్రాయేలు (విశాఖపట్నం) సౌజన్యంతో....

ఓఫీర్ మినిస్ట్రీస్
అగాపే టి.వి. క్లబ్
అందరూ ఆహ్వానితులే...
2వ, వార్షికోత్సవం
స్థలం : ఉడా చిల్డ్రన్స్ థియేటర్, సిరిపురం, విశాఖపట్నం
తేది : 07-07-2010 ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు
వీక్షించండి!
శుభవార్త ఛానల్లో
సత్యవేదసారం
ప్రతీ గురువారం
రాత్రి 10 గం॥ల నుండి 10:30 గం॥ల వరకు
ఆర్గనైజర్: పాస్టర్ వేల్పుల సత్యనారాయణ (విశాఖపట్నం)

Rokkam Raju
SHARON SERVICES
(REPUTED CHRISTIAN)
DESIGNERS & PRINTERS
HYDERABAD
CALL : 9247859435, 9705211609

*<u>లోకోక్తి :</u> సమర్థతకు, ఆశకు మధ్య వ్యత్యాసం వల్లే దు:ఖం కలుగుతుంది.*

బైబిల్స్, క్రైస్తవ సాహిత్యాలు, పాటల/ ప్రసంగాల సిడిలు, పుస్తకాల కొరకు
Heaven Way Bible House
డో.నెం. 8-11-25, లతా హాస్పిటల్‌కి వరుణ్ బజాజ్‌కి మధ్యన హెవెన్ వే రోడ్డు, పాత గాజువాక, విశాఖ -26
ఫోన్స్ : 0891-6645154 9396235152

Shalom Leather Works & SOUND SYSTEMS
● COLLEGE BAGS ● SCHOOL BAGS
● TRAVEL BAGS ● LAPTOP BAGS
● CONFERENCE BAGS
● EXECUTIVE BAGS
● BIBLE COVER ● PASTOR BAGS
● COMPLIMENTARY BAGS
WE MANUFACTURE ALL KINDS OF BAGS
M.TIMOTHY,
PLOT NO: 6 BEHIND SBH, P.M.PALEM, VSP -530041
PH:9885953227

# మా సంఘానికి రండి!

## చాకిరేవు

-ఎడిటర్

నేటి దినాల్లో అనేకమంది కాపర్లు సువార్త చేయుట మర్చేపోయినట్లు కన్పడుతోంది. ఇది క్రీస్తు మనల్ని నమ్మి అప్పగించి చేయమన్న పనిని చేయకపోవడమే. ఇది చాలా బాధాకరమే గాక కడు శోచనీయం. ఎవరికైనా సువార్త చేయుటే తమ జీవన విధానంకావాలి. నిజ సేవకుల లక్షణమిదే కావాలి. సువార్త చేయుట మరిచిన వారు క్రీస్తు ద్రోహులే సుమా! తండ్రియైన దేవుడు 'ఈయన మాట వినుడి' అని, తల్లియైన మరియ ఆయన చెప్పునది చేయుడి అని యేసుని గురించి చెప్పారు. ఆ మాటలు బైబిల్లో వ్రాయబడి సాక్ష్యంగా ఉన్నాయి. వాటిని ఆనాడు యేసు శిష్యులు సంపూర్ణంగా అమలుపర్చి మహిమపర్చబడ్డారు. 'అందుకు తార్కాణంగా వారి పేర్లు చెప్పకుండా బైబిలు బోధించువారు లోకంలో ఎవరూ లేరు'. ఇంకా చెప్పాలంటే వారి పేరు మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్త అంటూ శిష్యుల పేర్లు పలుకకుండా యేసును గురించి చెప్పుట అసాధ్యం. ఆలోచించు వారికి ఇదెంతో గొప్ప విషయంగా కన్పడుతుంది. వారి తర్వాత పౌలు, స్తెఫన్, తిమొథీ తదితరుల పేర్లు తలచకుండా బైబిలు బోధలు ఎవ్వరూ ముందుకు తీసుకెళ్లలేరు. ఎందుకంటే వారందరూ యేసు మాటలను సంపూర్ణంగా ఆచరించారు. వారిలో కొందరు యేసును చూచినవారు. మరికొందరు చూడనివారు. వారి వారి క్రియలను బట్టి దేవుడు బైబిల్లో వారికి మహిమ నిచ్చారు. వారికి యేసు మాదిరి. యేసుకి తండ్రియైన దేవుడు మాదిరి. అపోస్తలులు మనకు మాదిరి. దేవునికి యేసు, యేసుకి అపోస్తలులు మరియు నాటి శిష్యులు, ఆ శిష్యులు మనకు మాదిరి. మనం మన తదనంతరం వారికి మాదిరి. ఇలా లోకమున్నంత వరకూ ఈ ఒరవడి అప్రతిహతంగా కొనసాగాల్సిందే.ఇది దేవుడు పెట్టిన క్రమం. ఆ క్రమంలో వెళ్తున్న వారందరికి తండ్రియైన దేవుడు కుమారుడైన యేసుక్రీస్తు సహాయకులే గాక స్థిరపరచి నడిపించువారు. ఈ లోకంలో మనల్ని మహిమపర్చువారు కూడా ఆ తండ్రి కుమారులే. ఆనాడు యేసు శిష్యులు పొందిన మహిమే నేడు శిష్యులమైన మనం కూడా పొందగలం. అందుకు ఆయన మాటలు విని ఆచరిస్తే చాలు. నేడు అనేకమంది కాపర్లు యేసు చేయమన్న సువార్తను ప్రక్కన పెట్టేశారు. సువార్తంటే క్రీస్తునెరుగని వారికి ఆయన జనన, మరణ, పునరుత్థానములను గురించి చెప్పుటే అని బైబిలు చెబుతుంది. సంఘాల్లోనున్న వారికి యేసుక్రీస్తుని గురించి చెప్పుటంటే వారిని మరింత బలపర్చుటయేనని గ్రహించాలి. దినాలు గడుస్తున్న కొలదీ వారు యేసుని గురించి తెల్సుకుంటుంటారు. కాబట్టి అది సువార్త కాజాలదని గ్రహించుటే విజ్ఞుల లక్షణం. యేసుక్రీస్తుని ఎరుగని వారికి ఆయన గురించి చెప్పుటే సువార్తంటే. కావున క్రీస్తు నెరిగిన అబ్రహాము సమూయేలు తదితర క్రైస్తవ పేర్లున్న వారికి, లేక ఇతర పేర్లున్న మాబోటి క్రైస్తవులకు చెప్పుట సువార్త కానేరదు. క్రైస్తవేతరులకు క్రీస్తును అవసరమైనంత వరకే ప్రకటిస్తూ వారి ఆలోచనలు కీస్తుని గురించి యోచించేలా చేయాలి. వారు యేసుని గురించి చర్చించేలా చేయాలి.



(వచ్చే సంచికలో....)

## విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో...

# జూలై 4న క్రీస్తు ఆశీర్వాద సభ



*విశాఖపట్నం :* రెవ.డా.పి.జె. స్టీఫెన్ పాల్ ప్రతినెల మొదటి ఆదివారం సువార్త సభను గతేడాదిగా జరుపుతున్నారు. మునుపు స్థానిక పిఠాపురం కోలనీలో గల కళాభారతి ఆడిటోరియంలో జరిపేవారన్న సంగతి క్రైస్తవనాడు పాఠకులకు విదితమే. గత రెండు నెలలుగా సువార్త సభను స్తానిక గురజాడ కళాక్షేత్రంలో జరుపుతున్నారు. అందులో భాగంగానే జూలై 4వ తేదీన 'క్రీస్తు ఆశీర్వాద సభ'ను జరుపుతున్నామన్నారు. కాబట్టి ఆసక్తిగల వారందరూ పాల్గొనాలని నిర్వాహకులంటున్నారు. రెవ.డా.పి.జె. స్టీఫెన్ పాల్‌ను రాష్ట్రంలో ఎరుగని క్రైస్తవులుండరన్నది అనేకుల అభిప్రాయం. టి.వి.ల్లో ఆయన బోధలు చూసి ఆయన్ను అభిమానించువారు ఎక్కువగానే కనబడ్తుంటారు. అందుకు సాక్ష్యం.... ఎవరొచ్చినా నిండని గురజాడ కళాక్షేత్రం సంపూర్ణంగా జనులతో నిండిపోవుటే. గురజాడ నిండాలంటే ఒకప్పుడు యేసన్న, ఇప్పుడైతే డా. ఎన్. జయపాల్ (చెన్నై) మరియు రెవ.డా.పి.జె. స్టీఫెన్‌పాల్‌లే బోధకులయ్యుండాలన్న అభిప్రాయం విశాఖ క్రైస్తవుల్లో బహుబలంగా నాటుకొంది. అందుకు ఆయన బోధలు ఒక కారణమైతే మరో కారణంగా ఆయన శ్రీమతి ప్రార్థనా సహకారం మరియు సంఘస్థులు ఏకీభవించి ప్రార్థించుటేనంటున్నారు. సభ జరుగుతున్నంత సేపూ ఆ ప్రాంతంలో ఆయన బృందమంతా ఓ క్రమాన్ని కనబరుస్తారు. ఇది నేడున్న అనేక మినిస్ట్రీల వారు పాటించదగినదని సభ జరుగుతున్న ప్రాంతంలో కొందరి మాటల్లో వినగలం. రాబోవు రోజుల్లో రెవ.డా.పి.జె. స్టీఫెన్‌పాల్ సేవా పరిచర్యలు మరింత విస్తరించాలని కోరుకున్న క్రైస్తవులే గాక, క్రైస్తవేతరులూ విశాఖలో కన్పడతారు. రాబోవు రోజుల్లో ఆయన తన సేవా పరిచర్యలు ప్రభువు కృపతో మరెంత విస్తరంపజేస్తారో వేచి చూడాల్సిందేనని అనేకుల అభిప్రాయం.

### లోకుల / విశ్వాసుల మాట....

## అవునా? కాదా?

మా కాపరి ఆదివారం, వీలుంటే శుక్రవారం తప్ప మరెప్పుడూ మాకు కనబడరు. దానిక్కారణం మాకు తెలీదు. అడిగితే ఎవరో పెద్దపెద్ద మిషనరీల యొద్దకు వెళ్తున్నానంటారు. సంఘంలో ఒక్కొక్కర్ని ఒక్కోలా పలకరిస్తుంటారు. బీదలను అసలు పట్టించుకోరు. ప్రసంగాల్లో ధనవంతుల్ని, వారి కుటుంభీకులను కలుపుతూ వారిని పొగడుతూ బోధిస్తుంటారు. బీదల ఊసే ఉండదు. బీదలకు ప్రార్థనావసరతలుంటే కాపరి దగ్గరకెళ్లాలి. అదే అవసరం ధనవంతులైన సంఘస్థులకుంటే మా కాపరే వారింటికి వెళ్తారు. వారిని పొగడుతూ ప్రార్థిస్తారు. ఇట్టి పక్షపాతం ఎవరికీ తగదు! ఏమంటారు?

*లోకోక్తులు :* ❁ నీ బాధలకు విశ్రాంతి నివ్వాలంటే వాటిని జ్ఞాన సముద్రంలో వదిలెయ్యాలి.

❁ తాను సర్వజ్ఞుడినని విర్రవీగేవాడే అందరికన్నా మూర్ఖుడు : నెహ్రూ



# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు


★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

ప్రభువునందు ప్రియులకు!

చాన్నాళ్ల నుండే పై విషయంలో అనేక తర్జన భర్జనలు జరుగుతున్నాయి. అది మనలో అత్యధిలకు తెలిసిన సంగతే.అయితే కొన్ని సార్లు ఆయా ప్రశ్నలవల్ల విశ్వాసుల్లో అనేకులకు దేవుని యెడల అనుమానం వస్తుండుట సహజం. కొందరిలోనైతే విశ్వాసమే సడలిపోవుటకు ఆస్కారమేర్పడుతుందని వింటుంటాం. కొందరు క్రైస్తవులు కూడా ఇట్టి వాటివల్ల ముస్లింలుగా మారిన వైనం అక్కడక్కడ చూడగలం.అందుకనేక కారణాలుండొచ్చు గాని ప్రధమ కారణంగా వారు ఆయా ప్రశ్నల్నే చూపెడుతుంటారు.వాటికి జవాబులు దొరక్క సత్యం కోసం ఆలోచించే మేము బైబిలును విడిచామంటూ చెప్పుకొస్తుంటారు. ఇటువంటి వెన్నో మా దృష్టికొచ్చాయి, వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలన్న నిర్ణయానికి క్రైస్తవనాడు వచ్చింది.ఇదే ఆలోచన కలిగిన వారిలో క్రైస్తవనాడు ఓ భాగమైంది. ప్రతి ప్రశ్నకు లేఖనాను కూలంగా జవాబులిస్తూ అందర్నీ ఆయత్తపర్చడమే క్రైస్తవనాడు ముఖ్యోద్దేశం. ఈ జవాబులు క్రైస్తవులందరికి చేరాలంటే ఒక్క క్రైస్తవనాడుకే సాధ్యం కాకపోవచ్చు, కాబట్టి చదివిన వారందరూ ఆయా జవాబులను ఇతర క్రైస్తవవులతోను, ప్రశ్నించే క్రైస్తవేతరులతోను పంచుకోండి. తద్వారా అట్టి ప్రశ్నలు మరెవ్వరూ వేయకుండునట్లు చేయగలం. రండి! మరెందుకాలశ్యం? మనం కూడి బైబిలు ఔన్నత్యాన్ని లోకానికి చాటుదాం. మన తండ్రియైన దేవునిని, మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు వారిని అందరిలో మహిమ పరుద్దాం. తద్వారా మనం మహిమపరచబడదాం.

-వైకెయార్

## ప్రశ్న : యేసుక్రీస్తు సాధారణ ప్రవక్తా?



**జవాబు :** ఈ ప్రశ్న సాధారణంగా ముస్లిం సోదరుల నుండి వస్తుంది. వారు యేసుని ఓ ప్రవక్తగానే ఒప్పుకుంటారు. దేవుని కుమారునిగా ఒప్పరు. ఇందుకనుకూలంగా అనేక విధాలుగా తమ వాదనలు విన్పిస్తుంటారు. కరపత్రాలూ ముద్రించి పంచుతుంటారు. ఇంకొందరైతే ఈ విషయమై పుస్తకాలే వ్రాసారు. ఈ విషయంలో మనం వారిని తప్పుపట్టలేం! ఎందుకంటే వారికున్న గ్రంథంలో అలానే ఉన్నదేమో? అందునుబట్టే వారా విధంగా చెబుతున్నారేమో? అవి క్రైస్తవులమైన మనకు అప్రస్తుతం. మనకు ఆ విషయం సంబంధంలేనిది కూడా. ఎవరికి తెలిసిన సంగతులు వారు మాట్లాడగలరు. మనకైతే దేవుని జ్ఞానగ్రంథమైన బైబిలుందన్న పూర్ణనమ్మకం కలిగున్నాం. అదిచాలు! మన బ్రతుకులను మారుస్తూ దేవుని చెంతకు మనల్ని నడిపేందుకు అన్న విశ్వాసమూ మనం కలిగున్నాం. ఇక ఇతర మత విశ్వాసాల జోలికి మనమెందుకెళ్లాలి? దాన్ని రాజ్యాంగమూ ఒప్పదు! ఆలోచించాలి. అయినా ముస్లిం సోదరులు యేసుని గూర్చి చెడుగా చెప్పట్లేదుగా? మరెందుకు మనకు బాధ. వారు యేసుని గురించి ప్రవక్త అంటున్నారు. ప్రవక్తంటే లోకంలో ఉన్నవారితో సమానం కాదని, వారు దేవునికిష్టులని దేవుడు వారితో తన సంకల్పాలను బయల్పరుస్తారన్న విషయం వారికీ, మనకూ తెలుసు. కాబట్టి వారూ యేసుని గౌరవిస్తున్నారు. దూషించుట లేదన్నది గమనార్హం. అందునుబట్టి దేవునికి స్తోత్రం. వారు యేసుని సాధారణ ప్రవక్తన్నా, ప్రవక్తన్నా మనకేం సంబంధం? ప్రవక్తంటే ప్రవక్తే. అందులో సాధారణం లేక మరింకేదో ఉండదు. ఇది అందరూ గమనించాల్సిన అవసరం ఉంది. ఎవరైనా వారి గ్రంథాల్లోనున్న వాటిని బట్టి మాట్లాడుతుంటారు. ఆ గ్రంథంలో మంచిగా ఉంటే మంచిగానే మాట్లాడుతారు. అంతకు మించి మాట్లాడితే వారు మత ద్వేషులే అయ్యుంటారు.

**★ మత భేదములు కలిగించు 'మనుష్యునికి' ఒకటి రెండు మారులు బుద్ధి చెప్పిన తరువాత వాని విసర్జించుము**

పై వాక్యాన్ని బట్టి క్రైస్తవులం, దేవుని పిల్లలంగా 'సహోదరులము' అయిన మనం అట్టి వారిని మత భేదకులుగా భావించి, ఇతరుల గ్రంథాల్లో తల దూర్చుట తగదని చెప్పాలి. వారి గ్రంథాన్ని బట్టి మాత్రమే వారిని మాట్లాడమనాలి. అంతకు మించి ఎవరేం మాట్లాడుతూ బోధించినా అది చట్టవ్యతిరేకం. ఈ దేశ చట్టం అందుకనుమతించదు. అయితే ఎవరికైనా సందేహం లేక ప్రశ్నలుంటే ఆయా గ్రంథాలు గల వారిని ప్రశ్నించి అందుకు జవాబు తెల్సుకొనుట తప్పుకాదు. అలాగని చెప్పి ఆయా గ్రంథాలు పట్టుకున్న వారందరిని అడుగుట కూడా సమంజసంకాదు. ఆయా గ్రంథాల్లో నిష్ణాతులైన వారిని, బోధలతో అనేకులను ప్రభావితం చేస్తున్న వారినే అడగాలి. ఇది ప్రశ్నలేవనెత్తే ప్రతి వారికి వర్తిస్తుంది. ఇక యేసుని గురించి ముస్లిం సోదరుల గ్రంథంలో ఎలా ఉందో మనకనవసరం. మనం క్రీస్తుని నమ్మిన వాళ్లం. బైబిలు కలిగిన వాళ్లం. ఆ బైబిలునే ఎరుగుటకు ఈ జీవితం కాలం సరిపోతుందా?! అని నాకన్పిస్తుంది. ఇతరుల గ్రంథాలు చదివేందుకు సమయమెక్కడ? ఆలోచించాలి. అట్టి అవసరం నిజక్రైస్తవుల కుండదన్నది విజ్ఞులమాట. దేవుడు తన ఉచిత కృప చొప్పున తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మనకు రక్షణ కల్పించారన్నది బైబిలు భరోసా.

(వచ్చే సంచికలో...)

# సర్వోన్నతమైన గౌరవం!

## సహోదరుడు (Brother) / సహోదరి (Sister)

(సంపూర్ణ వివరణ తదుపరి సంచికల్లో....)

★ మీరు దయచేసి వినుడి నేను ఎవరియెడలను పక్షపాతినైయుండను. నేను ఎవరికిని ముఖస్తుతికై 'బిరుదులు' పెట్టను. ముఖస్తుతి చేయుట నా చేతకాదు. అట్లు చేసిన యెడల నన్ను సృజించిన వాడు నన్ను శీఘ్రముగా నిర్మూమము చేయును

సంవత్సరమును నీ దయాకీరిటము ధరింపజేసియున్నావు. కీర్తన 65:11

05-07-2010న పుట్టిన రోజు జరుపుకోనున్న

రోజ్ కు

జన్మదిన శుభాకాంక్షలు

Grand Father & Mother : V.Satyanarayana, N.Ratnam,
Father : P.Gangadhar Rao, Mother : P.Jyothi,
Uncle : Vara Prasad & T.Yesubabu, Aunt : T.Padmaja



విజయనగరంలో త్వరలో ప్రారంభం!

బైబిల్ బుక్ హౌస్ & స్టేషనరీ



మా వద్ద అన్నిరకముల బైబిల్లు, బైబిలుకు సంబంధించిన పుస్తకములు, సిడీలు, డివిడీలు మరియు నోట్సు పుస్తకములు లభించును

10-1-30, కొత్తపేట, గాడ్ వీధి, విజయనగరం-535001

ఫోన్ : 08922-226572

Nanajee CELL : 9885606097

NEW 0866-6626649

COLOURS


DIGITAL SIGNS

Flex Banners Front light flex Back light flex Vinyl Publicity boards

Specialist in

Publicity Balloons Funny Costumer Inflatables

27-18-92, Ganesh Complex, 1st Floor, Congress Office Road, Near Hotel Nataraj Complex, Governorpet, Vijayawada- 520002. E-Mail : nanaji_ads@Yahoo.co.in



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# దేవుని ఎవరైనా చూచారా!

②

**★ సకలయుగములలో '<u>రాజైయుండి</u>' '<u>అక్షయుడును</u>', '<u>అదృశ్యుడునగు</u>' '<u>అద్వితీయ</u>' దేవునికి....**

*(గతసంచిక తరువాయి....)*

మరొక లేఖనం చూద్దాం.

**★ నీమాటలు నెరవేరిన తరువాత మేము నిన్ను సన్మానించునట్లు నీపేరేమని "<u>యెహోవాదూతను</u>" అడుగగా ..........**

**★ ఆయన "<u>యెహోవాదూత</u>" అని ..... తెలిసికొని - మనము "<u>దేవుని చూచితిమి</u>"**

దేవుని దూతతో మాట్లాడిన మానవులు తాము దేవునినే చూచినట్లు మాట్లాడుకొన్నారని పై వచనాలను బట్టి గ్రహించగలం. దూతను దేవునిగా వారు భావించారు. పైవచనాలయందు వారు తాము చూచినది దేవుని దూతయని తెలుసుకున్ననూ జరిగిన క్రియలు మానవతీతమైనవి. గనుక వారు దూతను దేవునిగా తలచారు. వారేకాదు వారి స్థానంలో ఎవరున్ననూ అట్టి అద్భుతములను చేయువారిని దేవునిగా భావించుటకు అవకాశమెక్కువ. అందువలన మనం దైవగ్రంథాన్ని ధ్యానించునపుడు దైవాలోచనకలిగి కూలంకషంగా గమనించవలసిన ఆవశ్యకత కలిగి ఉండాలి. ఇక ప్రభువు పలికిన మాట "<u>దేవుని చూచెదరు</u>" ను కొంచెం గ్రహిస్తే రాబోయే కాలంలో మనం యేసు క్రీస్తు ద్వారా చూస్తామని గ్రహించుకోవాలి. చూచెదరు అని ఉంది చూసారు అని అక్కడ లేఖనం వ్రాయబడలేదు. ప్రభువు పలికిన ఆమాట భవిష్యత్తులో మనం "<u>ప్రభువలన మాత్రమే</u>" దేవుని "చూచెదము" అని తెలుసుకొన బద్దులమై యున్నాము. లేఖనాలెప్పుడును ఒకదానినొకటి విభేధించవు. అందువల్ల అప్పుడు దేవుని చూసారని వ్రాయబడి క్రొత్త నిబంధనలో చూడలేదు అని వ్రాయబడుట లేఖనవిరుద్ధం కాదని మనం గ్రహించాలి. అందుకు ఉదాహరణగా క్రొత్తనిబంధనలో వ్రాయబడిన లేఖనాలే సాక్ష్యం.

**★ ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రిరొమ్మునున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను.**

**★ మీరు ఏ కాలమందైనను ఆయన శబ్దము వినలేదు ఆయన స్వరూపము చూడలేదు.**

**★ మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు 'ఎవడును చూడనేరడు'**

**★ అక్షయుడు (నాశనంలేనటువంటివాడు), అదృశ్యుడునగు (కనబడనివాడు) అద్వితీయ దేవునికి...**

**★ ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచియుండలేదు**

**★ తాను చూడని దేవుని .....**

**★ మీరాయనను చూడక పోయినను ........**

**★ అదృశ్యుడైన వానిని 'చూచుచున్నట్టు' .......**

పైన ఉదాహరించిన లేఖనాలను కూడా మనం ఆలోచించి గ్రహిస్తే దేవుడు కనబడడని తెలుస్తుంది. ఆయన స్వరూపాన్ని కలిగిన యేసుక్రీస్తును ఆ తరము వారందరును చూచారు. తరువాత తరమువారమైన మనం లేఖనాలను కలిగిన బైబిలును బట్టి విశ్వాసమువలన <u>చూచుచున్నట్లు</u> జీవిస్తున్నాము.

**★ ఇప్పుడు ఆయనను "<u>కన్నులారా</u>" చూడకయే విశ్వసించుచు మీ విశ్వాసమునకు తగిన ఫలమును, అనగా ఆత్మ రక్షణను పొందుచు చెప్పనశక్యమును మహిమా యుక్తమునైన సంతోషముగల వారై ఆనందించుచున్నారు.**

పైలేఖనం మనం దేవుని గ్రంథాన్ని ధ్యానించుటకును, గ్రహించి నమ్ముటకును వ్రాయబడిందని గ్రహించుకోవాలి. దేవుని చూచామని లేఖన విరుద్ధంగా మాట్లాడుచు తిరుగువారు తమగొప్పతనం కోసం ప్రాకులాడు వారని మనం గ్రహించాలి. దేవుడు కనబడ్డారని చెప్తే సమాజంలో గొప్ప వస్తుందని లేక అందరు తమయందు వినయవిధేయతలు చూపుతారని వారి నమ్మకం. తద్వారా లబ్దిపొందవచ్చనే దురాలోచనలు వారిలో చూడగలమని లేఖనాలను బాగుగా ఎరిగిన పండితులు వారిని గురించి చెప్పుదురు. దేవుడు కనబడ్డాడని చెప్పు ప్రతివారు ఈ లోకాశలుకలిగి తమ పబ్బం గడుపు కొనువారేనని గుర్తించాలి. జాగ్రత్త కలిగి ఉండాలి. దేవుని లేఖనాలను ఎరిగిన వారు అట్టివారిని అది తగదని బహిరంగంగానే హెచ్చరికా పూర్వకంగా తెలియజేస్తూ గద్దిస్తుంటారు. అందుకు సాదృశ్యంగా అపోస్తులుల ద్వారా దేవుడు వ్రాయించిన మరో లేఖనం చదవండి....

**★ దేవుడాయనను మూడవదినమున లేపి 'ప్రజలందరికికాక' దేవుని చేత ముందుగా ఏర్పరబడిన సాక్షులుకే అనగా ఆయన మృతులలోనుండి లేచిన తరువాత ఆయనతో కూడా 'అన్నపానములు పుచ్చుకొనినమాకే' ఆయన 'ప్రత్యక్షముగా' కనబడునట్లు అనుగ్రహించెను**

పై లేఖనం గ్రహిస్తే అపోస్తులులకు ప్రత్యక్షంగా కనబడిన ప్రభువు, తరువాత లేఖనాలలో వారిని తనకు సాక్షులుగా ఉంటూ, ప్రజలకు ధృడమైన సాక్ష్యమియ్యమన్నట్లు చూస్తాం. ఆసాక్ష్యం ఎలాంటిదంటే.....ఆయనయందు 'విశ్వాసముంచు' వారు (చూడాలని కోరువారుకాదు) ఆయన 'నామము మూలంగా' (చూచుటవలనకాదు) పాప క్షమాపణ పొందుదురని ప్రవక్తల వచనాలను బట్టి సాక్ష్యమిస్తున్నట్లు మనం గ్రహించుకోవాలి.

ఈ విషయమై పౌలుద్వారా దేవుడు వ్రాయించిన లేఖన సాక్ష్యాన్ని కూడా చూద్దాం.

**★ అయినను నేను దేవునివలననైన సహాయం పొంది నేటివరకు నిలిచియుండి - క్రీస్తు శ్రమపడి మృతుల పునరుత్థానము పొందువారిలో మొదటివాడగుటచేత ఈ 'ప్రజలకును' 'అన్యజనులకును' వెలుగు ప్రచురింపబోవునని 'ప్రవక్తలును మోషేయు' ముందుగా చెప్పినవి కాక మరి ఏమియు చెప్పక, అల్పులకును, ఘనులకును సాక్ష్యమిచ్చుచుంటిని.**

ప్రభువైన యేసుక్రీస్తును దర్శించిన వాడని మనం తలచే పౌలు తరువాత దినాలలో పరిశుద్ధాత్మ ప్రేరణతో వ్రాసిన లేఖనాన్ని చూస్తే మనకు ఆశ్చర్యం కలగాలి. భవిష్యత్తు ఎరిగినదేవుడు 'ఈ కాలంలో' (అనగా అప్పటి శిష్యుల తరువాత కాలంనుండి అని అర్థం) మనమెలా దేవుని లేఖనాలను గ్రహిస్తూ ప్రభువును గూర్చి సాక్ష్యమివ్వాలో వ్రాయించారు. ఆ లేఖనభాగాన్ని కూడా చూద్దాం.

**★ మేము క్రీస్తును శరీరరీతిగా ఎరిగియుండినను, ఇకమీదట ఆయనను ఆలాగు ఎరుగము**

పౌలు చేత పై విధంగా దేవుడు లేఖనం వ్రాయించగా మనం చదివి గ్రహిస్తున్నాం. ఆయనే అలా అంటే మరి నేటిదినాల్లో క్రీస్తును శరీరధారిగా ఎరిగిన వారమనేనని చెప్తుంటారు కొందరు. ఇంతవరకు ధ్యానించిన కొన్ని లేఖనాల భావాలే వీరి మాటల్లో ప్రభువు వీరికి కనబడుటన్నది అబద్ధమని సాక్ష్యం ఇస్తున్నాయి. వాక్యపు లోతులోకి వెళ్తూ దేవునిని ఎరుగుతున్నవారికి వీరి మాటల్లో ఇంకెన్ని అబద్ధాలు కన్పడతాయో మరి! ప్రియులారా మనందరం 'లేఖనాల్లో' ప్రభువును చూడాలేగాని ప్రత్యక్షంగా చూడలేమని గ్రహించుకుందాం! ఇట్టి జ్ఞానం అబద్ధికులందరికి ఎప్పటికి అవగతమౌతుందో. వారెప్పటికి లేఖనాల్లో తండ్రియైన దేవునిని కుమారుడైన యేసుక్రీస్తుని చూడగలరో? మనకైతే దేవుని జ్ఞానము ఆయన ఆత్మ ద్వారా తెలియజేస్తూ బలపరుస్తున్నారు. అందుకు దేవునికి స్తోత్రం.

*-వైకెయార్*

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**


## క్రీస్తు పూర్వమే బయోవార్

❁ బయోవార్... ఓ భయంకర యుద్ధం. శత్రువులు ఏ వైపు నుండి దాడిచేస్తున్నారో తెలియని పరిస్థితి. ఏం జరుగుతుందో తెలియకుండానే అంతా జరిగిపోతుంది. అప్పట్లో ఇరాక్‌పై బయోవార్ జరుగుతుందన్న ఆరోపణలు వచ్చాయి. అది రుజువు కాలేదనుకోండి. నిజానికి బయోవార్ కొత్తగా జరుగుతున్న యుద్ధమేమీ కాదు. ఈ బయోవార్ క్రీస్తుపూర్వమే జరిగిన దాఖలాలున్నాయి. అది చరిత్రే చెబుతోంది. క్రీ.పూ. ఐదవ శతాబ్దంలోనే స్పార్టాలు ఈ యుద్ధం చేశారు. కాకపోతే రసాయనాలు, వాయువులు కాకుండా అప్పుడున్న పరిస్థితుల్లో అంటు వ్యాధులు వ్యాపింప చేశారు. అంటే అతి ప్రమాద కరమైన వ్యాధులను శత్రు రాజ్యాలలో వ్యాపించే విధంగా చేసేవారు ప్లేగువ్యాధితో చనిపోయిన వారి శవాలను శత్రురాజ్యాల్లో వేసేవారు ఆ వ్యాధి ప్రభావానికి ఎంతో మంది బలయ్యేవారు. శత్రు శిబిరాలకు అవసరమయ్యే నీళ్ల బావులలో కూడా ఆ శవాలను వేసి శత్రువులను వ్యాధి గ్రస్తులను చేసేవారు. మశూచి వ్యాధిగ్రస్తుల శవాలను సైతం ఇలాగే వాడుకునేవారు బయోవార్ అనేదికొత్త విషయమేమీ కాదు. అది చరిత్రలో జరిగినదే.

❁ ప్రపంచ వ్యాప్తంగా 2700 భాషలు వాడుకలో ఉన్నాయి. ఒక్క ఇండోనేషియాలో 365 భాషలను మాట్లాడతారు.

❁ ప్రపంచంలో చాలామంది రాజులు పిచ్చివాళ్లేనట. తమతల్లిదండ్రులను, సోదరులను, తోబుట్టువులను హత్య చేసిన రాజులు చక్రవర్తులే ఎక్కువే.

❁ మనం సుమారుగా రోజుకు 5000 పదాలు మాట్లాడతాము. అందులో 80 శాతం మనలో మనమే మాట్లాడుకుంటాం.




❁ 1951నుండి క్రెడిట్‌కార్డు ఇవ్వటం ప్రారంభమైంది.

❁ మనిషి తలలో 22 ఎముకలుంటాయి.



❁ తమిళ హాస్యనటి మనోరమ అత్యధిక సినిమాల్లో నటించినందుకు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకుంది. ఆమె 1985లో తన వెయ్యో సినిమాలో నటించింది. తమిళం, తెలుగు మలయాళం సినిమాల్లో నటించి గొప్ప ఆదరణ పొందింది. తల్లిగా, సహాయనటిగా, హాస్యనటిగా చక్కటి నటనను కనబరచి అందరిచేత ప్రశంసలు అందుకుంది.

❁ ఎప్పుడూ తాజావార్తలూ పుకార్లూ వినేందుకు వెంపర్లాడిపోయేవారిని ఆంగ్లంలో 'క్విడ్‌నంక్' అంటారు.

❁ ప్రపంచవ్యాప్తంగా 140 కి పైగా దేశాల్లో ఒకే తరహా నిబంధనలతో అత్యధికులు ఆడే ఆట సాకర్.

❁ అర్జెంటీనా అంటే రజత భూమి (లాండ్ ఆఫ్ సిల్వర్స్) అని అర్థం .

❁ పెరుగు బాగా పులిసినపుడు దాని మీద ఏర్పడే బుడగలను ఆంగ్లంలో 'ఐస్' అంటారు.


❁ 14వ శతాబ్ధంలో సుగంధ ద్రవ్యాలు ఎంత ఖరీదైనవంటే.. ఒక పౌండు (453.59 గ్రాములు) లవంగాల విలువ ఏడు గొర్రెల ధరకు సమానంగా ఉండేదట.

❁ టెలిఫోన్ కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రాహంబెల్ భార్య, తల్లి ఇద్దరూ చెవిటివారే.



❁ అరటి పండులో ఉండే ప్రోటీన్ల కన్నా ఓ సాధారణ చాక్లెట్ క్యాండిలో ఉండే ప్రోటీన్ల శాతం ఎక్కువ


❁ కెనడా, మెక్సికోల తర్వాత అమెరికాకు అతి దగ్గరి దేశం రష్యా. ఎలాగంటే రష్యా భూభాగంలోని సైబీరియా కొన అమెరికా రాష్ట్రమైన ఆలస్కా నుంచి కేవలం యాభైమైళ్ల దూరంలో ఉంది. మధ్యలో ఉన్న బేరింగ్ జలసంధిలో రష్యాకు చెందిన బిగ్ డయోమీడ్ ద్వీపం ఉంది. దానికి సరిగ్గా రెండుమైళ్ల దూరంలోనే ఉన్న లిటిల్ డయోమీడ్ ద్వీపం అమెరికాది. ఆ రకంగా కూడా అమెరికా, రష్యా పొరుగుదేశాల కిందే లెక్క. ప్రపంచ పటంలో మాత్రం ఎంతో దూరంగా కన్పడతాయి.



❁ చూడ్డానికి అన్నీ ఒకేలా కనిపిస్తాయి కానీ... కంగారూల్లో 50 జాతుల దాకా ఉన్నాయి.

RNI APTEL / 2006 / 17980






యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**

**ALL WALL & FLOOR TILES**



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

*Syam Thota (TSR)* యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

**Sahithi Jewellers**

BODWIN COMPLEX, SHOP NO. : 6

D.NO. : 25-8-270, NEAR READING ROOM,

VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*